ప్రజల మాట ప్రగతి బాట

# నాగార్జున సాగర్ నియోజకవర్గం

# ఎన్నికలకు సర్వం సిద్ధం

- నియోజకవర్గంలో 299పోలింగ్ కేంద్రాలు
- సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు 74
- మొత్తం ఓటర్లు 2,33,412మంది
- 1,18,640 మంది మహిళలు, 1,14,752 మంది పురుషులు
- ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుతున్న ఎన్నికల సిబ్బంది
- ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్


హాలియా నుంచి పోలింగ్ కేంద్రాలకు సామగ్రితో తరలివెళ్తున్న ఎన్నికల సిబ్బంది

హాలియా/ నిడమనూరు, నవంబర్ 29: నియోజకవర్గంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు పూర్తిచేసినట్లు నియోజకవర్గ ఎన్నికల రిట్నరింగ్ అధికారి శ్రీనివాస్ తెలిపారు. మొత్తం 2, 33, 412 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 1, 18,640 మంది మహిళా ఓటర్లుండగా పురుష ఓటర్లు 1,14, 752 మంది, ట్రాన్స్ జెండర్లు 20 మంది ఉన్నట్లు రిటర్నింగ్ అధికారి విడుదల చేసిన తుది ఓటరు జాబితా స్పష్టం చేస్తోంది. పురుష ఓటర్ల కంటే 3,888 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నట్లు గణాంకాలు పేర్కొంటున్నాయి. నాగార్జున సాగర్ నియోజకవర్గంలో 299 పోలింగ్ కేంద్రాలున్నాయి. అందులో మహిళ పోలింగ్ కేంద్రాలు 5, మోడల్ పోలింగ్ కేంద్రాలు 5, ఒక్క యూత్ పోలింగ్ కేంద్రంతో పాటు దివ్యాంగుల కోసం ఒక్క పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 161 పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్ ద్వారా పర్యవేక్షిం చనున్నట్లు పేర్కొన్నారు. 74 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించినట్లు నియోజకవర్గంలోప్రశాంతయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం కోసం ఐదు అంచల భద్రతా వ్యవస్థను ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గాన్ని 32 సెక్టార్లగా విభజించడంతో పాటు ఎన్నికల కోసం స్టేజీ 1, స్టేజీ 2. పీవో, ఏపీవో, ఓపీవోలతో పాటు 2800 మంది సిబ్బందిని ఉపయోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సిబ్బందికి బ్యాలెట్ బాక్సు లు, సిరా, స్వస్తిక్‌తో స్టాంప్‌లతో పాటు ఎన్నికల సామగ్రిని ఇచ్చి వాళ్లకు కేటాయించిన వాహ నాల్లో సిబ్బందిని ఎన్నికల పోలింగ్ బూత్‌లకు తరలించామని చెప్పారు. ప్రశాంతయుత వాతా వరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రజలు పోలింగ్ సిబ్బందికి సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలి

త్రిపురారం: ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలని తహసీల్దార్ ప్రమీల, ఎస్‌ఐ వీరశేఖర్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా బుధవారం సాయంత్రం మండలంలో ఉన్న 48 పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల, పోలీస్ సిబ్బంది ఆయా గ్రామాలకు చేరుకున్నారు. ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుండడంతో రాగానే అధికారులు విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు.


హాలియాలోని ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో సామగ్రిని తీసుకుంటున్న సిబ్బంది

## మహిళా పోలింగ్ కేంద్రం ఏర్పాటు

త్రిపురారం గ్రామపంచాయతీ కార్యాలయంలో మహిళా పోలింగ్ కేంద్రం ఏర్పా టు చేయడం అభినందనీయమని సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పంచాయతీలో ఉన్న ఈ కేంద్రాన్ని మహి ళా పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఆదర్శ పోలింగ్ కేంద్రంగా 6వ బూత్

గుర్రంపోడ్: మండల కేంద్రంలోని 6వ బూత్ ఆదర్శ పోలింగ్‌స్టేషన్‌గా ఎంపికైంది. 6వ బూత్‌ను ఎంట్రన్స్ దగ్గర నుంచి పోలింగ్ బూత్ వరకు సుందరంగా అలంకరించారు.


త్రిపురారం: మండల కేంద్రానికి చేరుకున్న ఎన్నికల సిబ్బంది



గుర్రంపోడ్: 6వ బూత్‌ను ముస్తాబు చేస్తున్న ఎన్నికల సిబ్బంది



త్రిపురారంలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ కేంద్రం

## ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

ఓటర్లు ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రానికి వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్ అన్నారు. హాలియా ఐటీఐ కళాశాలలో ఉన్న నాగార్జున సాగర్ నియోజకవర్గ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఎన్నికల ఏర్పాట్లను నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌ను అడిగి తెలుసు కున్నారు. అనంతరం కలెక్టర్ మీడియాతో మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పా ట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, ప్రజలు ఎన్నికల సిబ్బందికి సహకరించాలని కలెక్టర్ కోరారు.


మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆర్‌వీ కర్ణన్

# ఎడమ కాల్వకు నీటి విడుదల నిలుపుదల


ఎడమ కాల్వకు ఆగిపోయిన నీటి విడుదల

నందికొండ, నవంబర్ 29: ఎడమ కాల్వకు తాగు నీటి కోసం చేపట్టిన నీటి విడుదలను ఎన్నెస్పీ అధికారులు బుధవారం నిలిపి వేశారు. ఈ నెల 11వ తేదీన నీటి వి డుదలను ప్రారంభించి 29వ తేదీ సాయంత్ర వరకు 3.60 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలిపారు. కృష్ణానదిలో నీటి లభ్యత లేకున్నా ఉన్న తాధికారుల ఆదేశానుసారం ఎడమ కాల్వకు తాగునీటిని విడుదల చేశామని చెప్పారు.

# సాయి మందిర వార్షికోత్సవాలు ప్రారంభం

డిండి, నవంబర్ 29: మండల కేంద్రంలోని షిర్డీసాయి మందిరం ఏకాదశ వార్షికోత్సవాలు బుధవారం ఉదయం నగర సంకీర్తనతో ప్రారంభమయ్యాయి. కాకడాహారతి, గణపతిపూజ, నవగ్రహ మంటపారాధన, హోమం, సహస్ర దీపాలం కరణ సేవ, భజన, ప్రవచనం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం నగర సంకీర్తన, మహాభిషేకం, హోమం, మహాపూర్ణాహుతి, నారాయణ సేవ, భజనలు, ప్రవచనాలు, పల్లకి సేవ ఉంటుందని సాయిమందిరం ట్రస్ట్ చైర్మన్ పానుగంటి నర్సింహ తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మినారాయణ, జైపాల్, ఎం.రాములు, మల్లేష్, రమేష్, మాధవ్‌గౌడ్, శేఖర్, రాజు, మల్లయ్య, నరేందర్, వేణుగోపాల్, రామస్వామి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


షిర్డీ సాయి ఆలయంలో హోమంలో పాల్గొన్న భక్తులు